క్లుప్తంగా

అమ్మవారికి బోనాలు సమర్పణ



పెనుగంచిప్రోలు: గ్రామంలో వేంచేసి ఉన్న తిరుపతమ్మవారికి మంగళవారం నాయీబ్రాహ్మణులు బోనాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో భారీ ఊరేగింపుతో అమ్మవారి ఆలయం వద్దకు వెళ్లి పాలు, పొంగళ్లతో బోనాలు చెల్లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాదీ తిరునాళ్ల ఉత్సవాల అనంతరం బోనాలు చెల్లించడం ఆనవాయితీగా వస్తోందన్నారు.

చెట్లు నరికినవారిపై కేసు నమోదు

దబ్బాకుపల్లి(వత్సవాయి): గ్రామంలోని గురురాజు చెరువుకట్టపై ఉన్న చెట్లను అనుమతులు లేకుండా నరికినవారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బి.అభిమన్యు తెలిపారు. చెరువుకట్టపై ఉన్న చెట్లను నరికారని గ్రామ కార్యదర్శి లెనిన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం ఎస్సై చెరువుకట్టను పరిశీలించారు. స్థానికులను అడిగి వివరాలు సేకరించారు. వత్సవాయి గ్రామానికి చెందిన ఎస్‌కే ఇబ్రహీం అనే వ్యక్తి నరికినట్లు నిర్ధారించుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్: ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన వాహనశాల, పాకశాలను సోమవారం రాత్రి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన, పాకశాల నిర్మాణానికి సహకరించిన దాతలు కుంచం లక్ష్మీనారాయణ, విజయలక్ష్మీ దంపతులు, పబ్బతి సీతారామ గుప్త, భాగ్యలక్ష్మీ, సీతారామాంజనేయ స్వామి ఆలయ అన్నదాన కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ వాసిరెడ్డి భూపాల్, ఏఎంసీ వైస్ చైర్మన్ నల్లమల్లి మురళి, నాయకులు సముద్రాల మధు, రాచూరి సీతారాం, దాసు, వైఎస్ఎన్ ప్రసాద్, మోరిశెట్టి కృష్ణచైతన్య పాల్గొన్నారు.

ఈఓపీఆర్డీగా ఏసుబాబు

వీరులపాడు: మండల పరిషత్ కార్యాలయ ఈఓపీఆర్డీగా పిల్లి ఏసుబాబు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఎంపీపీ కోటేరు లక్ష్మి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

పారిశుద్ధ్యం మెరుగుదలకు సహకరించాలి

నందిగామ: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు పూర్తి సహాయ సహకారాలు అందజేయాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం సూచించారు. పట్టణంలోని 18 వ వార్డులో మంగళవారం ఆయన పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా డ్రెయిన్లలో పూడిక తీతలు, పిచ్చి మొక్కల తొలగింపు, బ్లీచింగ్ చల్లించడం, ఫాగింగ్ తదితర కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు కూడా సహకరిస్తే పట్టణాన్ని స్వచ్ఛ నందిగామగా ఆదర్శ వంతంగా తీర్చిదిద్దవచ్చన్నారు.

సమయపాలన పాటించాలి

నందిగామ: సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం అన్నారు. పట్టణంలోని ఒకటవ సచివాలయాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో సిబ్బంది మూమెంట్ రిజిస్టర్, సంక్షేమ పథకాల జాబితాలను పరిశీలించారు. అనంతరం సచివాలయానికి వచ్చే వారితో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించడంతోపాటు సచివాలయానికి వచ్చే వారితో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు.

పూలే ఆశయ సాధనకు కృషి



పేటలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద కేక్ కట్ చేసి, నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ ఉదయభాను, నాయకులు



నందిగామ గాంధీ సెంటర్లో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

ప్రభుత్వ విప్ ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: సాంఘిక అసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమించిన భారతదేశపు మొట్టమొదటి సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు పట్టణంలో మంగళవారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ రోడ్‌లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి ఉదయభాను బీసీ నేతలతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచారు. అనంతరం ఉదయభాను ఆధ్వర్యంలో వృద్ధులకు నూతన వస్త్రాలు, బాటసారులకు మజ్జిగ, పళ్ల రసాలు పంపిణీ చేశారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు అంగడాల పూర్ణచంద్రరావు, పార్టీ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు భవానీప్రసాద్, వాణిజ్య విభాగం, ఎస్టీ విభాగం, కార్మిక విభాగాల అధ్యక్షులు చారుగుండ్ల కొండ, బద్దూనాయక్, వెంకయ్య పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

స్థానిక విజయవాడ రోడ్‌లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కొడాలి అపర్ణ, పేట నియోజకవర్గ కన్వీనర్ మన్నె శ్రీనివాసరావు, పేట పట్టణ అధ్యక్షుడు పచ్చిపాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కంచికచర్ల: స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బహుజనుల రచయితల వేదిక జిల్లా కన్వీనర్ తంగిరాల సోనీ పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



పేటలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న న్యాయమూర్తి ఎం.శోభారాణి, న్యాయవాదులు

సమాన హక్కుల కోసం పోరాడిన పూలే

పెనుగంచిప్రోలు: అందరికీ సమాన హక్కులు కావాలని పోరాడిన వ్యక్తి దివంగత మహాత్మా జ్యోతిరావు పూలే అని మైనింగ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బత్తుల రామారావు అన్నారు. పూలే జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక సత్రం సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పూలే ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకం కావాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే బీసీలకు సముచిత స్థానం కల్పించారన్నారు. కార్యక్రమంలో పూసల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ చేని కుమారి, తిరుపతమ్మవారి ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వూట్ల నాగేశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ తమ్మిశెట్టి సోమయ్య పాల్గొన్నారు. పూలే జయంతి సందర్భంగా స్థానిక శ్రీతిరుపతమ్మ వారి ఆలయం వద్ద సర్పంచ్ వేల్పుల పద్మకుమారి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆర్డీఓ కార్యాలయంలో..

నందిగామ : విద్యతోనే అణగారిన వర్గాల అభ్యున్నతి సాధ్యమని నమ్మి విద్యను పెద్ద ఎత్తున ప్రోత్సహించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని పలువురు వక్తలు కొనియాడారు. పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీఓ రవీంద్రరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ డాక్టర్ జయరాం పూలేకు నివాళులర్పించారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

జగ్గయ్యపేట అర్బన్: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ హాల్లో బార్ అధ్యక్షుడు అన్నెపాగ కాంతారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.శోభారాణి తదితరులు పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి మెట్టెల ఆంజనేయులు, సీనియర్ న్యాయవాదులు జగన్నాథరావు, శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, వై.ధనుంజయుడు, టీఎల్.నరసింహారావు, సత్యశ్రీనివాసరావు, కళావతి, శోభాతోరినే, గోనెల వెంకటేశ్వర్లు, పారా రామారావు, అమృత నాగభూషణం, బసవరాజు, దాసరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఆధ్వర్యంలో..

పూలే జయంతి వేడుకలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయా వర్గాల నాయకులు కృష్ణమాచారి, ప్రభుదాసు, న్యాయవాది రామారావు, శ్రీనివాసరావు, వాసు పాల్గొన్నారు.

వీరులపాడులో..

వీరులపాడు: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతీరావు పూలే అని ఎంపీపీ కోటేరు లక్ష్మీ పేర్కొన్నారు. మండలంలోని పెద్దాపురంలో పూలే జయంతిని మంగళవారం నిర్వహించారు. సర్పంచ్ నిప్పులపల్లి శాంతమ్మ, ఉప సర్పంచ్ లక్ష్మీ, పీఏసీఎస్ చైర్మన్ ఆవుల ప్రసాద్ పాల్గొన్నారు.

అణగారిన వర్గాల కోసం జీవితం త్యాగం చేసిన పూలే

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: అణగారిన వర్గాల కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతీరావు పూలే అని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్ర పటానికి, గాంధీ సెంటర్లోని పూలే విగ్రహానికి ఎమ్మెల్యే ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువులతోనే సమన్యాయం, అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహాత్ముడు పూలే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ, మండల కన్వీనర్లు దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మంచాల చంద్రశేఖర్, నాయకులు నెలకుదిటి శివనాగేశ్వరరావు, చిరుమామిళ్ల చైతన్యకుమార్, దాసు, పాకాలపాటి కిరణ్, ఓర్సు జ్వాలా, వినుకొండ రామారావు, పిల్లి జయరాజు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలో జీవనోపాధికి పూర్తి భరోసా

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



కొడవటికల్లులో ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదల జీవితానికి, జీవనోపాధికి పూర్తి భరోసా దక్కిందని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. చందర్లపాడు మండలంలోని కొడవటికల్లు గ్రామంలో మంగళవారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించి, సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత, రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజల జీవితాలలో మునుపెన్నడూ చూడని మార్పులు చూస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కందుల నాగేశ్వరరావు, సర్పంచ్ చావల రవిబాబు, నాయకులు బుచ్చిరామయ్య, నాగేశ్వరరావు, సుబ్బారావు, శ్రీనివాసరావు, ప్రభాకర్ పాల్గొన్నారు.

సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా

కంచికచర్ల: ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలంతో పాటు ఇల్లు కూడా మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. కంచికచర్ల మండలం కీసరలో మంగళవారం రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే గ్రామంలోని తిరుపతమ్మ సొసైటీ స్థలంలో నివాసముంటున్న ప్రజలు వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన 14 కుటుంబాలు తిరుపతమ్మ సొసైటీ స్థలంలో 35 ఏళ్ల క్రితం ఇల్లు కట్టుకుని నివాసముంటున్నామని, గ్రామ పంచాయతీకి ఇంటిపన్ను, నీటిపన్ను చెల్లిస్తున్నామన్నారు. విద్యుత్ బిల్లులు కూడా చెల్లిస్తున్నామని, తమ ఇళ్లకు పట్టాలు ఇప్పించాలని నివాసముంటున్న ప్రజలు ఎమ్మెల్యేకు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ స్థలాల్లో అధికారుల అనుమతులు లేకుండా ఇళ్లు కట్టుకోరాదన్నారు. ఒకవేళ ఇళ్ల నిర్మాణం చేపడితే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఎండోమెంట్ స్థలాల్లో ఇళ్లు కట్టుకుని నివాసముంటే 22ఏ సెక్షన్ సీ కింద ఆ భూమి ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రద్దు చేయిస్తామన్నారు. తిరుపతమ్మ సొసైటీ స్థలంలో నివాసముంటున్న పేదలకు పొజిషన్ సర్టిఫికెట్లు, పట్టాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నందిగామ ఆర్డీఓ ఏ రవీంద్రరావు, తహసీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి, సర్పంచ్ పేరం నర్సమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి, ఎంపీటీసీ సభ్యురాలు పాపట్ల సీత, ఆర్ఐ శిరీష్ పాల్గొన్నారు.

ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు

ఎమ్మెల్సీ అరుణకుమార్



గోకరాజుపల్లిలో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌ను అంటిస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

వీరులపాడు: ప్రజల జీవితాలలో ఎన్ని గుణాత్మక మార్పులు తీసుకురాగలమో అన్ని తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. మండలంలోని గోకరాజుపల్లిలో మంగళవారం రాత్రి జగనన్నే మా భవిష్యత్తు–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. గృహ యజమానుల అనుమతితో ఇంటి గోడలకు, సెల్‌ఫోన్లకు మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారన్నారు.

కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, నాయకులు నువ్వుల విశ్వనాథం, రాంబాబు, భాస్కర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

ఐనాల తిరుపతిరావు, తండ్రి: జనార్ధనరావు, వత్సవాయి అను నేను నా యొక్క పొలం తాలూకు దస్తావేజులు జిరాక్స్ నిమిత్తం బండిలో పెట్టుకొని వెళ్ళుచుండగా మార్గ మధ్యంలో 407/2008 అను లింకు దస్తావేజు పోయినది. ఇది వేములనర్వ రెవిన్యూ పరిధిలోని 146/2బి సంబంధించినది. కావున ఎవరికైనా ఈ డాక్యుమెంట్ దొరికినచో మాకు తెలియచేయగలరు.

సెల్: 9704992874

మంచి చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చాం

ఎమ్మెల్సీ అరుణకుమార్



ఎమ్మెల్సీ అరుణకుమార్‌ను సత్కరిస్తున్న మసీదు కమిటీ సభ్యులు

నందిగామ టౌన్: ప్రజలకు మంచి చేయాలనే తలంపుతోనే తాను, ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు రాజకీయాలలోకి వచ్చామని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని మక్కా మసీదులో నిర్వహించిన ఇఫ్తార్ విందును సోమవారం రాత్రి ఆయన ప్రారంభించారు.

మసీదు అభివృద్ధికి నెల జీతం విరాళం

మక్కా మసీదు అభివృద్ధికి నెల జీతాన్ని విరాళంగా అందిస్తున్నట్లు ఎమ్మెల్సీ అరుణకుమార్ తెలిపారు. త్వరలోనే షాదీఖానా నిర్మాణ పనులతతో పాటు ఈద్గా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మక్కా మసీదు నవజవాన్ కమిటీ ఆధ్వర్యంలో అరుణకుమార్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.వెంకటనారాయణ, నాయకులు యాకుబ్ వలీ, జాఫర్, దాసు, రాము, వైఎస్ఎన్ ప్రసాద్, చైతన్యకుమార్, మసీదు కమిటీ సభ్యులు కమాలుద్దీన్, గౌస్, రజ్వీ, మున్నా, ముతవల్లి ఖాజా మొహిద్దీన్ పాల్గొన్నారు.

‘జగనన్నే మా భవిష్యత్’



పేటలోని 25వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, నాయకులు

కంచికచర్ల: కంచికచర్లతో పాటు అన్ని గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం బుధవారం జరిగింది. స్థానిక వసంతకాలనీ, ఇందిరా కాలనీ, అంబేడ్కర్ నగర్, అరుంధతీ నగర్‌తో పాటు పలు కాలనీలలో సర్పంచ్ వేల్పుల సునీత, వైఎస్సార్ సీపీ మండల, పట్టణ కన్వీనర్లు నన్నపనేని నరసింహారావు, వేమా సురేష్‌బాబు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పెండ్యాలలో ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, కీసరలో జెడ్పీటీసీ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి సర్పంచ్ పేరం నర్సమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఇంటి తలుపులపై యజమానుల అనుమతితో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి స్టిక్కర్లను అతికించారు. పరిటాలలో సర్పంచ్ ఆనందజ్యోత్స్న, చింతా రవీంద్రనాథ్ మార్త శ్రీనివాసరావు, మోగులూరులో సొసైటీ అధ్యక్షుడు బండి జానకిరామయ్య, వైస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావు, ఎస్ అమరవరంలో సొసైటీ అధ్యక్షుడు కోదాటి రామకృష్ణ, సర్పంచ్ కోదాటి సీతారాం, గండేపల్లిలో సర్పంచ్ బొక్కా రవికుమార్, సొసైటీ అధ్యక్షుడు మట్టా శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పిల్లి భాగ్యలక్ష్మీ కార్యక్రమం నిర్వహించారు.

ముండ్లపాడులో..

ముండ్లపాడు(పెనుగంచిప్రోలు): ‘జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్’ కార్యక్రమం ముండ్లపాడులో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నాయకుడు గూడపాటి శ్రీనివాసరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుంటుపల్లి వాసు, సొసైటీ అధ్యక్షుడు గూడపాటి రవికుమార్ పాల్గొన్నారు.

వత్సవాయిలో..

వత్సవాయి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పనితీరును ప్రజలకు వివరించాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గాదెల రామారావు, సర్పంచ్ భూక్యా సీతమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు యేశపోగు దేవమణి, మండల కన్వీనర్ లేళ్ల నాగేంద్రరెడ్డి తెలిపారు. భీమవరం, వత్సవాయి, మక్కపేట, మంగొల్లు, పెంట్యాలవారిగూడెం, కన్నెవీడు, ఇందుగపల్లి, కంభంపాడు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సర్పంచ్‌లు సుజాత, శారమ్మ, దుర్గారాణి, అన్నెపాక ప్రణీత, వడ్డే పరమయ్య, సొసైటీ అధ్యక్షుడు రంగిశెట్టి ముత్తయ్య, రవి, లక్ష్మీనారాయణ, రమేష్, బ్రహ్మం, వెంకటరెడ్డి, రంగారెడ్డి పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో..



చిల్లకల్లులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్

జగ్గయ్యపేట: మండలంలోని అన్ని గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. చిల్లకల్లులో ఏఎంసీ చైర్మన్ ముత్తినేని విజయశేఖర్ మంగళవారం ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరించారు.

జగనన్నే మళ్లీ సీఎం కావాలి

జగ్గయ్యపేట అర్బన్: జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రిగా ఉండాలని పలు వార్డుల్లో ప్రజలు కోరుతున్నారు. పట్టణంలో మంగళవారం జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. పేటలోని 25వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు చేయించి పంటలు సాగుచేయాలి

ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయాధికారి నాగమణి



మాట్లాడుతున్న డివిజనల్ వ్యవసాయ సహాయ సంచాలకులు రమణమూర్తి

కంచికచర్ల: రైతులు భూసార పరీక్షలు చేయించాలని, వచ్చిన ఫలితాలను బట్టి సాగుచేసిన పంటలకు ఎరువులను సిఫార్సు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.నాగమణి అన్నారు. కంచికచర్ల రైతు భరోసా కేంద్రం–1లో నందిగామ డివిజనల్ వ్యవసాయ సహాయ సంచాలకులు ధర్మపురి రమణమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం భూసార పరీక్ష–శిక్షణా వారం అనే అంశంపై కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేంద్రియ, ప్రకృతి వ్యవసాయంతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. జిల్లా ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ నరసింహారావు మాట్లాడుతూ పంటలకు ఎరువులు, పురుగు మందులు అధికంగా వాడకూడదన్నారు. జిల్లా వనరుల కేంద్ర అధికారిణి మాధవీలత, జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు అధికారి విజయకుమారి మాట్లాడుతూ భూసార పరీక్షలతో పాటు వ్యవసాయ అధికారులు సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ విధానాలను ప్రోత్సహించే ప్రయత్నం వ్యవసాయ అధికారులు చేయాలన్నారు. అనంతరం మండలంలోని పరిటాల గ్రామానికి చెందిన గ్రామ వ్యవసాయ సహాయకులచే మట్టి నమూనాల సేకరణ చేయించారు. జిల్లా వ్యవసాయ కార్యాలయ అధికారులు అనితా భాను, ఊర్మిళ, శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి విజయకుమార్ పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమాను సద్వినియోగం చేసుకోవాలి



వైఎస్సార్ బీమా చెక్కును అందజేస్తున్న ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: ప్రమాదంలో చని పోయిన వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి ప్రభుత్వం అందజేస్తున్న వైఎస్సార్ బీమా పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. వత్సవాయి మండలం, పోలంపల్లి గ్రామానికి చెందిన ఏనుగంటి నాగరాజు ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందాడు. వారికి వైఎస్సార్ బీమా పథకం ద్వారా మంజూరైన రూ.5 లక్షల చెక్కును మృతుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఉదయభాను మంగళవారం పేటలోని మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. గ్రామ సర్పంచ్ లాజర్ పాల్గొన్నారు.